



నా పుట్టిన రోజు సందర్భంలో సహోద్యోగి ఎటిక్‌రాయ్‌ని టీకి పిలిచాను. టీ తరవాత వాళ్ళని సినిమాకి బయలుదేరతీశాను. మేము వెళ్ళబోయే సినిమా నేను అప్పటికే ఇరవై మూడు సార్లు చూశాను. అందులో నా అభిమాన నటుడు 'కిరణ్' 16 పాత్రలు, అభిమాన నటి 'మల్లియ' 10 పాత్రలు ధరించారు. ఆ ఇరవై మూడు సార్లు చూసిన అనుభవంతో, కథలోని పాత్రలు గుర్తించు కొందుకు కొన్ని కొండగుర్తులు పెట్టుకొన్నాను. అందులో ఉన్న టైటిల్ సాంగ్‌తో సహా ఇరవై అయిదు పాటలూ కంఠతా వచ్చేశాయి కాని, పాత్రల విషయంలో నా గాభరా తగ్గలేదిన్నాళ్ళూ.

మేము హాల్లో కెళ్ళేసరికి రంగులలో దేశం సుభిక్షంగా ఉందని చెప్పే ట్రయల్ పార్టు వేస్తున్నాడు.

'మా ఇంట్లో ఉంది రోలు. . . పండాయిసుమా చేలు. . . అయ్యయ్యో. పొంగె పాలు. : .' అని పాట వినిపిస్తూంది.

"మొదలయిపోయిందా?" అన్నాడు రాయ్. వాళ్ళకి సినిమా మొదటినుంచీ చూసినా, మధ్యనుంచి చూసినా ఒకటే.

"లేదు. ఇది టైటిల్ సాంగ్. మేటినీ అయిపోయినా పాట కంటిన్యూ అవుతూందన్న మాట. ఈ పాట అయి పోగానే పిక్చరు స్టార్టవుతుంది" అన్నాను.

తరవాత 'హాలులో పొగ తాగుతూ సెట్టుబడుట చట్ట విరుద్ధము' వంటి స్లైడ్సు చూపించి పిక్చరు స్టార్ట్ చేశారు.

ఇరవై నాలుగవ సారి ఆ సినిమా చూస్తున్నా, మొట్టమొదటి సారిగా ఆ సినిమా చూస్తున్న అనుభూతితోనే ఉన్నాను.

చూస్తూ ఆనందిస్తున్నాను.
ఆలోచిస్తూ చూస్తున్నాను.

* *

వెంకటరమణమూర్తి మంగళ శాసనం అవగానే కమల (మల్లియ-1), కరుణాకరం (కిరణ్—1) హారతి పుచ్చుకుంటారు (చప్పట్లు).

కమల హాస్పిటల్ స్పెషల్ వార్డులో నొప్పులు పడుతూ ఉంటుంది. హృదయాన్ని (!) కదిలించేస్తోంది. వరండాలో కరుణాకరం పచార్లు చేస్తున్నాడు.

సరిగ్గా అదే సమయానికి పల్లెటూర్లో ఉన్న విమల (మల్లియ— 2) నొప్పులు పడుతూ ఉంటుంది (చప్పట్లు). విశ్వేశ్వరం (కిరణ్—2) పచార్లు చేస్తూ ఇంట్లోకి, బయటికి తిరుగుతూ ఉంటాడు (చప్పట్లు).

కరుణాకరం, విశ్వేశ్వరం మేనత్త మేనమామ పిల్లలు. కమల, విమల చిన్నప్పటినుంచీ క్లాసుమేట్లు.

కమలకి పురుడొచ్చింది. మగపిల్లాడు (కిరణ్—3) పుట్టాడు. అచ్చం తండ్రిలాగే ఉంటాడు (చప్పట్లు). (హేట్సాఫ్ టు ట్రిక్ ఫొటోగ్రఫీ. కిరణ్‌ని అంత చిన్న సైజుకి ఎలా దించారో!)


పల్లెటూర్లో విమలకి కూతురు పుట్టింది (మల్లియ—3). (చప్పట్లు).

పిల్లలిద్దరికీ బాలసారె విశాఖపట్నం లోనే జరుగుతుంది. దానికి కరుణాకరం తండ్రి పరంధామయ్య (కిరణ్—4) తల్లి పార్వతమ్మ (మల్లియ—4) విశ్వేశ్వరం తండ్రి పార్వతీశం (కిరణ్—5), తల్లి సరస్వతి (మల్లియ—5) వస్తారు (చప్పట్లు). పెద్దవాళ్ళు నలుగురూ భోజనాల సమయంలో తమ తమ పిల్లలిద్దరికీ పెళ్ళి చేయ నిశ్చయం చేస్తారు.

విశ్వేశ్వరానికి విశాఖపట్నం లోనే బాంకులో ఉద్యోగం దొరుకుతుంది. అంతా ఒకే ఇంటిలో కలిసి ఉంటారు. పిల్లలిద్దరూ ఆత్మీయతలు పెనవేసుకుంటారు.

ఈలోగా విశ్వేశ్వరంగారి వంటవాడికి (కిరణ్—6), కరుణాకరంగారి పని మనిషి (మల్లియ—6) కి మధ్య ప్రేమ పెనవేసుకుని వాళ్ళిద్దరూ పెళ్ళి చేసుకుంటారు.

మల్లియ— 6 కి ఇద్దరు పిల్లలు ఒకే కాన్పులో పుడతారు. వాళ్ళిద్దరికీ జానీ (కిరణ్—7), వాణీ (మల్లియ— 7) అని పేర్లు పెడతారు.



కరుణాకరం, విశ్వేశ్వరాల పిల్లలు రాజా రాణీ, కిరణ్—6 పిల్లలు జానీ వాణీ కలిసి మెలిసి ఉంటారు.

రాజా వాణీ వైపు, రాణీ జానీ వైపు ఆకర్షితులవుతారు. పసినాటి మనసు లలో పెనవేసుకున్న ప్రేమలతలు ఎదిగి ఇరవై ఏళ్ళ వయసుకి చేరతాయి.

బాంకులో వజ్రాలు దొంగతనం

శ్రీరాజు

చేశాడన్న నేరానికి విశ్వేశ్వరం ఉద్యోగం పోతుంది. కరుణాకరానికి అప్పులు ఏవేవో కలుస్తాయి. ఆర్థిక వ్యవస్థ కుటుంబాన్ని విడదీస్తుంది. దానికి పిల్లల మనసులు వ్యథ చెంది రోదిస్తాయి. రాజా, వాణీ విశ్వేశ్వరం కుటుంబానికి చాటుమాటుగా సహాయం చేస్తుంటారు.

ఇది ఇలా ఉండగా, కరుణాకరానికి దూరపుచుట్టం, తమ్ముడు వరస అయిన దాసు (కిరణ్—8) కరుణాకరం ఇంట్లో ఉండి ఎమ్. బి. బి. ఎస్. చదువుకొంటూ ఉంటాడు. బాగా వయసైపోయి పడినను కన్నతల్లిలాగ చూసుకొంటూ ఉంటాడు. ఒకనాడు తను చెప్పిన మాట వినలేదని కమల దాసుని చెంపకాయ కొడుతుంది. ఇంట్లోంచి పొమ్మంటుంది.

"నీ పాదాలు వదలను, వదినమ్మా" అంటూ హృదయాలు కదిలేలా ఏడిచి పాదాలని కన్నీళ్ళతో కడుగుతాడు దాసు. కమల ఆప్యాయంగా దాసుని లేవనెత్తి సమాధానపరుస్తూ కౌగిలించుకుంటుంది.

"ఇంకెప్పుడూ నిన్ను కొట్టను, బాబూ..." అంటే, "నువ్వు చెయ్యమన్నది ఎప్పుడూ కాదనను, వదినమ్మా" అంటూ ఆనందబాష్పాలు రాలుస్తాడు.

దూరం నుంచి ఆ దృశ్యం చూసిన కరుణాకరం అపార్థం చేసుకొని అటునించి అటే ఇల్లు వదిలి వెళ్ళిపోతాడు. అతని హృదయం భారమై తునాతునకలై పోతుంది.

ఎవరెన్ని అపనిందలు వేసినా ఖాతరు చెయ్యకుండా, చదువు మానేసి ఉద్యోగంలో చేరి వదినమ్మ కుటుంబ భారాన్ని తన భుజాన వేసుకుంటాడు దాసు. ఒకనాడు

## కాంతి స్తంభాలు

### రామా చంద్రమౌళి


చరిత్ర పుటల పొరలనుండి నడిచి వస్తూ
ఎన్నాళ్ళనుండో మనుష్యులను చదువుతున్నాను.
ఎప్పుడో ఏదో సాధించాలని
అందరూ దీపాలు వెలిగిస్తున్నారు — ఉదయాల్నుండి
కాని ... ప్రతివాని గుండెలోనూ ఎంత చీకటి,
చిక్కగా, కంపించే పుర్రెల్లా, వికృతంగా నవ్వే తమో ఛాయలు.
నలుపు జాడలు బయటికి కనిపిస్తాయేమోనని
ముందు జాగ్రత్తకోసం అందరూ జ్యోతి నంటిస్తున్నారు—ఎందుకంటే
నైతికంగా అందరూ రాక్షసులే.
సరే — ఎలాగూ దీపాలు ఆరిపోతాయి ఎప్పుడో ఒకప్పుడు
అందుకని మనుష్యుల్లో కాంతి దీపాలు నాటుతున్నాను.
ఇకనైనానో,
పశువుగానో కాకుండా మనిషిలా
గుండెల్లో వెలుగుస్తంభాలతో నిలువెత్తు నిటారుగా నడవాలని. ★

స్కైకిలుమీద వస్తున్న దాసు సరోజ అనే పిల్లతో ప్రమాదంలో పడి తద్వారా ప్రేమలో పడతాడు. సరోజ విమల చెల్లెలు. అచ్చం విమల లాగే ఉంటుంది (మల్లియ—8).

రాజా— వాణీ, జానీ— రాణీ తమ పెద్దవాళ్ళకి తమ తమ ప్రేమల విషయం చెప్పెయ్యడానికి నిశ్చయించుకుని, అవకాశంకోసం ఎదురు చూస్తూ ఉంటారు.

ఒకనాడు వివాహ వార్షికోత్సవ సందర్భంలో విశ్వేశ్వరం తన కుర్రతనం నాటి పేంటు, షర్టు వేసుకుని భార్యతో పార్కులో ఏకాంతంలో ఉండగా చూసిన సరోజ విశ్వేశ్వరాన్ని దాసుగా అపార్థం చేసుకొని మనసు విరిచేసుకొంటుంది.

విమలగారి పనిమనిషి (మల్లియ—9) కరుణాకరం గారి ఇంటిమీద ఉన్న ద్వేషంతో దాసుకి, కమలకి ఉన్న సంబంధాల విషయంలోని అపనిందల నన్నింటినీ సరోజ ముందు ఏకరువు పెడుతుంది. ఇక ఎప్పటికీ దాసుని కలవకూడ దనుకుంటుంది సరోజ.





ఒకనాడు చికట్లో భార్యే అనుకొని పనిమనిషి (మల్లియ—9) ని పట్టుకొంటాడు విశ్వేశ్వరం. అది చూసిన విమల విరక్తితో ఆత్మహత్య చేసుకొవేంనుకు బయలుదేరుతుంది.

అవకాశం కొసం ఎదురుచూస్తున్న గాంగ్‌లీడర్ భుజంగం (కిరణ్—9) విమలని బంధించి, విశ్వేశ్వరం తీసుకొచ్చిన వజ్రాలు ఎక్కడున్నాయో చెప్పమని హింసిస్తాడు.

భుజంగం మరో అయిదుగురికి తనలా వేషాలు వేసి (కిరణ్ 10—14) వజ్రాల దొంగతనాలూ అవీ చేయిస్తూ ఉంటాడని విమలకి తెలుస్తుంది.

రాజా— వాణీ, జానీ—రాణీ ప్రేమం



[illegible] విశ్వేశ్వరం, కమల [illegible] ఇంటిమీద దాడానికి వచ్చేదు పెద్దలు నలుగురూ కాపేస్తారు.

పిల్లలు ఒక నాటకం ఆడి పెద్దల కళ్ళు తెరిపిస్తారు. సరోజ మనసులో ఉన్న అనుమానాలు తెరలు తొలగి నిజం తెలుస్తుంది.

'దాసూ' అంటూ ఎరుగెత్తుకొని వస్తుంది. కాని, అప్పటికే జీవితంమీద విరక్తి పుట్టేసిన దాసు 'తన అన్నను వెతికి తెచ్చి కుటుంబ బాధ్యత అప్ప చెప్పేసి ఆత్మహత్య చేసుకోవాలి'అనే నిర్ణయానికి వచ్చేసి, అన్నను వెతకడానికి బయలుదేరిపోతాడు.

వజ్రాల సంగతి చెప్పని విమల నుంచి ఆ రహస్యం రాబట్టడానికి ఆఖరు ప్రయత్నంగా విమలని కారుమీద 'తేళ్ళ' గుహకి తీసుకెళుతూ ఉంటారు భుజంగరావు, లతని అనుచరులు.

పిచ్చివాడిలాగ రోడ్లమీద తిరుగుతున్న కరుణాకరం దారిలో ఆ విషయాన్ని గమనించి, తన చెల్లెల్ని రక్షించుకోనేందుకు పరుగెడుతున్న కారు డిక్కీలో కూర్చుని శత్రువుల స్థావరం చేరతాడు (చప్పట్లు).

అన్నయ్య చర్యలు కనిపెడుతూ వెంటబెట్టి వస్తున్న దాసు సైకిలు మీద కారుని వెంటబెడతాడు (చప్పట్లు).

'తేళ్ళ'గుహకి చేరాక భుజంగం అండ్ కోని అన్నదమ్ములిద్దరూ ఎదుర్కొంటారు.

సరిగ్గా ఆ వేళకి కమల, విశ్వేశ్వరం, రాజా, వాణీ, పరంధామయ్య, పార్వతమ్మ, పార్వతీశం, సరస్వతి, విశ్వేశ్వరంగారి వంటవాడు, కరుణాకరం గారి పనిమనిషి, జానీ—రాణీ, సరోజ, విశ్వేశ్వరంగారి పనిమనిషి—అంతా అక్కడికి చేరుకుంటారు.

అక్కడ దొమ్మియుద్ధంలో ఆడ,మగ-అందరూ పాలు పంచుకుంటారు. చాలా సేపు తీవ్రపోరాటం జరిగిన తరవాత భుజంగం చేతిలో తుపాకీ పేలే వేళకి నాథ్ (కిరణ్—15) ఆ తుపాకీ ఎగరకొడతాడు.

అన్నాళ్ళూ తనలా వేషం వేసుకొని చలామణీ అవుతున్న వాళ్ళు అయిదుగురే, అని భ్రమపడుతుంటాడు భుజంగం.

కాని, వాళ్ళు ఆరుగురని, అందులో స్పెషల్ బ్రాంచ్ డైరెక్టర్ నాథ్ ఒకరని అప్పుడు తెలుస్తుంది.




భుజంగం విశ్వేశ్వరం వేషంలో వజ్రాలు పెట్టుకువస్తూంటే,దురాశకొద్దీ భుజంగం అనుచరులలో మూడవ వాడు అతణ్ణే ఎదుర్కొని ఆ వజ్రాలు లాక్కొని పారిపోతాడు. ఆ ఎదుర్కొన్నది విశ్వేశ్వరమే అనుకొంటాడు భుజంగం. ఆ పరుగులాటలో వజ్రాలమూట కారులోంచి ఎగిరి ఎక్కడో పడిపోతుంది. ఆ సంగతులన్నీ నాథ్ అందరికీ చెపుతూ ఉండగా 'శత్రు భయంకర్' అనే పోలీస్ డాగ్ అక్కడికి వస్తుంది, దాని నోటిలో వజ్రాల మూట ఉంటుంది.

ఆ వజ్రాలమూట అందుకొన్న నాథ్ "వెరీ గుడ్, మై బాయ్... వెరీ గుడ్!" అంటాడు కుక్క వెన్ను తట్టి.

అంతా ఆశ్చర్యంగా చూస్తూ ఉంటారు. అంతవరకూ 'శత్రు భయంకర్' వేషంలో ఉన్న శంకర్ (కిరణ్—16) మారువేషం తీసేస్తాడు. అతణ్ణి స్పెషల్ బ్రాంచి మనిషిగా పరిచయం చేస్తాడు నాథ్.

ఆ కేసులో ఆడకుక్క వేషంలో శంకర్‌తో సహకరించిన మరో సి. ఐ. డి. లత (మల్లియు—10), వజ్రాలను వెతికి పట్టుకున్న శంకర్ పెళ్ళి చేసుకోబోతున్నట్టు ప్రకటిస్తాడు నాథ్.

రంగణ్ణి, అతని అయిదుగురు అనుచరుల్ని పోలీసులు పట్టుకుపోతారు. ఆ 'తేళ్ళ'గుహ దగ్గరే కరుణాకరం-కమల, విశ్వేశ్వరం—విమల, రాజా—వాణీ, జానీ—రాణీ, పరంధామయ్య —పార్వతమ్మ, పార్వతీశం—సరస్వతి, విశ్వేశ్వరం గారి వంటవాడు—కరుణాకరం గారి పనిమనిషి దాసు — సరోజ, నాథ్ — విశ్వేశ్వరంగారి పనిమనిషి, శంకర్—లత దండలు మార్చుకొంటారు.

పోలీస్ ఫొటోగ్రాఫరు తన తెలివితేటలు ఉపయోగించి తొమ్మిది జంటల్ని అయిదు వరసల్లో సర్దుతాడు.

విశ్వేశ్వరంగారి వంటవాడు, కరుణాకరంగారి పనిమనిషి ముందుకు వచ్చి కూర్చుంటారు.

గ్రూప్‌ఫొటో తీస్తాడు.

నేపథ్యంలోంచి. . .

"విచిత్ర వివాహాలు. . . నీ నెత్తిమీద చేలు. . . వలిచెయ్యగలను తోలు . . . విరిచెయ్యగలను కాలు. . . మా ఇంట్లో ఉంది రోలు. . . పండాలి సుమా చేలు. . . అయ్యయ్యో, పెంగె పాలు. . ." అని పాట వినిపిస్తూ ఉండగా, తెర జారసాగింది.

* * *

నేను చాలా మౌనంగా నడుస్తున్నాను.

ఈ సారి మరోసారి చూడనక్కరలేకుండా ఉండటం కోసం పాత్రలనన్నింటినీ, సన్నివేశాలనీ రిపీటెడ్‌గా మననం చేసుకొంటున్నాను.

"ఈ సినిమా పేరేమిటి?"

నవీన్‌రాయ్ అడగటం వినిపించింది.

"విచిత్ర వివాహాలు!"

పంటికింద కొవ్వు రాయి పడ్డట్టు వినిపించింది రాయ్ భార్య గొంతు.

దారం తెగిన దండలోంచి పూసలు జారిపోయినట్టు, నా బుర్రలోంచి నేను అతి జాగ్రత్తగా కూర్చుకొని వస్తున్న లింకులన్నీ జారిపోసాగాయి.

ఉలికి పడ్తున్న ఉడుకుమోత్తనాన్ని పళ్ళ బిగువున ఆపుకొని—'ఈ సారి ఎవరితోనూ రాకూడదు. నే నొక్కణ్ణే, రావాలి సినిమాకి' అనుకొని గేటు దాటాను. ★